


(వర్షం : తుఫాను)

భూషణం:— చూడు నాయనా! వరహాలూ! ఈ గది మీకు వీలుగా ఉందనుకొంటాను. మీకు గాలి కావలిస్తే అలాగ పెరటివైపు కిటికీ తెరచుకోవచ్చు.

వరహాలు:— ఈ వర్షంలో— గాలి ఎందుకు లెండి. చలివేస్తుంది. కిటికీ తలుపులు వేసుకునే పడుకుంటాము.

భూషణం:— అమ్మాయేదీ? ఇంతదూరంలో— యీ ఒంటిల్లు రాకాసిలాగ ఉన్న నాకు మీ రందరి రాక ఎంతో సందడిగా ఉంది. పాపం! మీ కిక్కడ తోచదనుకోకండి—

వరహాలు:— ఆహా ఎందుకు తోచదండి?— నామట్టుకు నాకు—ఏకాంతంగా ఉండే చోట్లంటేనే ఎక్కువ ఇష్టపడతానండి—

భూషణం:— అమ్మాయికేమీ భయం లేదుగదా?

పార్వతి:— నాకు భయం ఏంలేదండీ — మామ గారూ, మీరంతా ఉండగా నే—

భూషణం: ఊరు చివర—యీతోటలో—ఆ గాలి గాని— వర్షం — చీకటి— ఎలాగయినా పట్నాల వాసాలలో జనసమ్మర్దంలో ఉన్నవాళ్ళకు ఎలాగ ఉంటుందో అని సంశయిస్తున్నాను.

పార్వతి:— ఫరవాలేదండి—పట్నాలా అంటారు గాని ఆ కార్లూ, రైళ్ళూ, ఫ్యాక్టరీలూ ఆ రొదల కంటే ప్రశాంతంగా ఇక్కడే హాయిగా ఉంది నాకు.

భూషణం:— మరి వాళ్ళు కూడా వస్తే మరీ బాగా ఉంటుంది.

వరహాలు:— ఇంకెవరు వస్తున్నారు?

భూషణం:— మీ పెద్దత్తయ్య కూతురు!

వరహాలు:— ఎవరు సుందరమ్మత్త కూతురు— సరస్వతా?

పార్వతి:— ఆవిడ భర్తగారుకూడా వస్తున్నారా

వరహాలు:— దానికి వంట్లో యీమధ్య ఎలాగో ఉందన్నారు—

భూషణం:— అందుకే పోనీ చోటు మారితే బాగా వుంటుందని యిక్కడికే రమ్మన్నాను. అతనికి కూడా సెలవు దొరికిందట—

వరహాలు:— సాంబమూర్తి— యుద్ధంలో పని చెయ్యడానికి వెళ్ళాడు కదూ?

భూషణం:— వా డలాగ వెళ్ళినప్పటినుంచీ — దీని కీ జబ్బు ప్రారంభం—

పార్వతి:— సరస్వతి అసలే— మరీ పిరికిది. దానికితోడు—ఇన్నాళ్ళు— పెనిమిటిని వదలి ఉండడ మంటే మాటలే—

భూషణం:— ఆ షాకు తగిలే దాని కలాగయింది

పార్వతి:— పాపం! నే నూ హిం చు కో గ ల ను ఆ భయం— ఈయన వెళ్తానని బెదిరించారు— పదుగెత్తి పాలుతాగేకంటే నిలుచుని నీళ్ళు తాగితే —మేలని నేనే వారించాను.

భూషణం:— మంచిపని చేశావమ్మా! నీకేం తక్కువని నువ్వు అలాంటి పని చేద్దామనుకున్నావు వరహాలూ?

వరహాలు:— ఏమీలేదండి బాబయ్యా — ఊరికే అదో అడ్వెంచర్ చూసివద్దామని—

భూషణం:— అడ్వెంచర్ ఇక్కడ లేదా ఏమిటి కావాలంటే.

పార్వతి:— బాగా చెప్పారు— ఏమిటో తల తిరిగినప్పుడల్లా అలాగ తిరిగివస్తూ ఉంటారు—ఇంటి పట్టున ఉన్నదేంటి ఎప్పుడైనాను.

వరహాలు:— ఇంటిపట్టున మహ మంచి యిళ్ళున్నాయి. ఆ పట్నం చీకటి కొట్లలో— క్షణమొక యుగంలాగు తోస్తుంది.

భూషణం:— మీ కెందుకు? ఈ విశాలమైన ఇంట్లో— మీ యిష్టం వచ్చినంతకాలం ఉండండి— నా కెన్నాళ్ళనుంచో కోరిక పెద్ద విశాలమైన భవంతి తీసుకొని— ప్రశాంతంగా— కుటుంబం అందరితో ఉండాలని—

పార్వతి:— మామగారి జీవితమంతా పరాయి ఊళ్ళల్లో ఉద్యోగంతోనే అయిపోయింది.

*భూషణం:— గృహప్రవేశం నాటికే మీరంతా వస్తారనుకొన్నాను.*

పార్వతి:— అప్పుడు ఈయన కేంపుకి వెళ్ళారు— ఇప్పుడైనా వస్తారని నిర్ణయం ఏదీ? నేనూ పెనివిల్లు కట్టుకొని పోరి— ఈనెల్లాళ్ళూ సెలవుపెట్టించి ఇలాగ తీసుకొచ్చాను.

భూషణం:— మంచిపని చేశావమ్మా! అటు పార్వతీ యిటు కిష్టిగాడూ కూడా వస్తే పూర్తి అవుతుంది.

వరహాలు:— కిష్టిగాడంటే వాడేకదూ? మన కనకమ్మత్తయ్య కొడుకు? వా డేదో చదువుతున్నాడు కదూ?

భూషణం:— మొన్ననే డాక్టర్ పరీక్ష పూర్తి చేశాడు. పోనీ యిలాంటి పల్లెపట్టులో స్థిరపడి ప్రాక్టీస్ పెట్టుకుంటే బాగానే వుంటుంది— మీకు మా మాటలు నచ్చవు.

వరహాలు:— బాగానే వుంటుంది కానండీ— చూడండీ బాబయ్యా! పట్నవాసం అలవాటుపడిన మా బోటిగాళ్ళకు ఎక్కడో విసిరేసినట్టున్న యిటువంటి ఊళ్ళల్లో ఉండడం ఎలాగో ఉంటుంది. ఒక్క క్షణం తోచదు; ఇక్కడ ఏ మున్నాయని.

నరసన్న:— అయ్యగారూ— అన్నీ సిద్ధమయ్యాయండి— అన్నాలకు లేప వచ్చునండి—

పార్వతి:— మామగారు మాతోపాటు కూచోరుగా.

మామ:— నాకు తొందరలేదమ్మా! నేను పూజ అదీ చేసుకొచ్చి— నింపాదిగా కూచుంటాను—

పార్వతి:— మాకూ తొందర లేదు లెండి. ఈయనకు అలవాటే— రాత్రి పది దాటితేగాని లేవక పోవడం—

భూషణం:— నే నలాగ వెళ్ళి పూజలో కూచుంటాను. నరసన్నా! వీళ్ళ కేది కావాలో చూడు మరి—

(అని మరోగదిలోకి వెళ్ళాడు.)

వరహాలు:— నరసన్నా నీపేరు!

నరసన్న:— మరేనండి బాబయ్యా.

పార్వతి:— మంచిపేరు—.

నరసన్న:— ఏదోనండి.

**PERSONAL PROGRESS BOOKS**

*Increasing Personal Efficiency.* by Laird. Rs. 6.

*The Master Key to Riches.* (The Andrew Carnegie Principles of Money Making), by Napoleon Hill. Rs 4-14.

*How to Develop a Good Memory.* by R. H Nutt. Rs. 3-8.

*The Art of Living,* by Andre Maurois. Rs. 3-7.

*How to Develop Character and Capabilities,* by A. C. C. Rogers. Rs. 3-12.


*How to Understand Human Nature* by H. Casson. Rs. 2-8.

***TARAPOREVALA'S***

"Treasure House of Books,"

210, Dr. D. NAOROJI ROAD,

BOMBAY 1.



# ప్రభాత ప్రభ

—ఫోటో

వరహాలు:— చూడు నరసన్నా— ఈ యిల్లు యింత పెద్దది గదా యిలాగ పాడుపడి వుందే?

నరసన్న:— మరేనండి— ఇది మొన్నమొన్నటి దాకా ఖాళీగానే ఉండేదండి— అయ్యగారు కొనే దాకా యీ దరియేనా రావడానికొక్కడ అంతా భయ పడేవారండి జనం.

పార్వతి:— ఏం— మరేమైనా విశేషం ఉందా? భయపడటానికి.

నరసన్న:— ఏం లేదండమ్మా! మీ యెదుట చెప్ప కూడదండి?

వరహాలు:— అమ్మగారికి అటువంటి భయా ల్లేవులే చెప్పు.

పార్వతి:— ఈయింటికి ధనలక్ష్మి విహార్ అని ఎందుకు పేరుపెట్టారు?

నరసన్న:—అదేనండమ్మా, ఇందులో శక్తి తిరుగు తుంటది అది యిక్కడ వున్నవాళ్ళ నందరినీ పొట్న బెట్టుకుంటది చెబుతారండి—

పార్వతి:— శక్తి అంటే?

నరసన్న:— ధనశక్తండమ్మా— రాత్రుళ్ళప్పుడు లేచి గజ్జలు ఘల్ ఘల్ మంటూ ఉంటే యిల్లాగ తిర్గు తుంటదండి— ఆ శక్తి కంటబడితే రక్తం కక్కుకుని చావడమేనటండి!

పార్వతి:— ఆశక్తి ఎల్లాగుంటుందేమిటి?

నరసన్న:— ఒక్కప్పుడు— పదారేళ్ళ బాల కుమార్తెలాగా— మరొకప్పుడు కుక్కలాగా— యింకోఅప్పుడు యింకో రూపంగా కనపడుతుంటా దటండి— అళ్ళకేమిటండి— ఏ రూపం కావలిస్తే ఆరూపమే వేసుకుంటారండి యీశక్తులూ భూతా లున్నూ!

పార్వతి:— అయితే— యిక్కడ మనం ఉండటం ఎందుకు?

వరహాలు:—నాన్ సెన్స్ : నీకన్నీ పిచ్చినమ్మకాలే—

పార్వతి:—ఏమో—కొరవితో తలగోకుకున్నట్టు— ఎందుకు మనం యిక్కడ— తిరిగి యింటికి పోక!

వరహాలు:— అదేమిటి పార్వతీ అలాగంటావు? ఆయన రమ్మన్న తర్వాత వచ్చి—తీరా వెళ్ళిపోతే ఏ మనుకుంటారు? ఈఅవసానదశలో కోపం తెప్పిస్తే —అదక్కవలసిన కాస్త ఆస్తీ ఆయన యితరుల కివ్వ డానికా?

పార్వతి:— ముందు ప్రాణాలు దక్కి బయట పడితేను?

వరహాలు:— మరేం భయం లేదు. మీ అయ్య గారికి ఈ సంగతులన్నీ తెలుసునంటావా నరసన్నా?

నరసన్న:— ఎందుకు తెలియదండీ? అయ్యన్నీ తెలిస్తే యీ యిల్లు తీసుకొని— పూజా గట్రా మొదలెట్టారండి—

వరహాలు:— అయితే యీ పూజ యిదివరకు లేదా ఏమిటి?

నరసన్న:— లేదంటండి. ఇక్కడి కొచ్చింతర్వా తనే మొదలెట్టారండి.

వరహాలు:— ఎందుకో ఆ పూజ?

పార్వతి:— ఆమాత్రం తెలియదండి— ఆ శక్తికి పూజచేస్తే—ఆ సొత్తు బయటపడుతుందని ఆశ! అంతే! యిలాంటి శక్తులు నరబలి కూడా కోరతా యంటారు—

వరహాలు:— నీ కెప్పుడూ యిలాంటి అనుమా నాలే?

నరసన్న:— అసలే యీ యింటో శక్తి బయ లెళ్ళి చాలామందిని బలుచ్చుకుందంటండి!


వరహాలు:— ఎవర్నేమిటి?

నరసన్న:— ముందు ఈ యిల్లు కట్టించిన యీదివాణం అంతా అలాగే తెల్లారిపోయిందం టండి— అసలంటండి— దివాణంవారికి ఒకమ్మా యుండేదంటండి— ముందా అమ్మాయే— యీ శక్తిని చూసి రక్తం గక్కుకొని అలాగే పేణాలు ఒది లేశారంటండి. ఆ బెంగపెట్టుకుని— అయ్యగారు కూడా కొంత కాలానికి పోతే ఆరితోపాటు— ఆ సంసారమంతా అలాగే కడతేరి పోయిందంటండి—

పార్వతి:— మహబాగా చెప్పావు— మనకి సంగతు లేమీ తెలియనే తెలియవు— ఈ రాత్రి ఎలాగ గడిచేది? తెల్లారితే పోవచ్చును.

వరహాలు:— మరేం ఫరవాలేదు. నువ్వదంతా నమ్ముతున్నావా ఏమిటి?

పార్వతి:— వాటికేంపట్టింది అబద్ధం చెప్ప డానికి?



శ్రీ శ్రీపాద వెంకన్న

# ప్రదోషప్రభ

నరసన్న:— అబద్ధం ఏముందండమ్మా! ఊళ్ళో అందరూ అనుకున్నమాటలే నే చెప్పానండి.

వరహాలు:— అవన్నీ పుక్కిట పురాణాలు! పోనిస్తూ— అయితే స్నానాని కన్నీ తయారు చెయ్యి నరసన్నా వస్తున్నాం—

(లోపలనుంచి పూజవద్ద గంటలుకొట్టేవ చప్పుడు వినిపిస్తూ వుంటుంది)

పార్వతి:—ఏమండి? నాకేదో భయంగా ఉంది. మీ బాబయ్యగారు తీరాచేసి మనల్ని పాతాళహోమం వెయ్యరు కదా!

వరహాలు:—నీ కెప్పుడూ ఇలాంటి వెర్రిభయాలే? స్వయానా మా నాన్నగారి అన్నగారు భూషణం బాబయ్యగారంటే— అసలు నన్ను పెంచుకోవలసింది. మా అమ్మా నాన్నా పడనీయలేదుగాని.

పార్వతి:— అందుకే—మీ నాన్నగారూ ఈయనా యింతకాలం వరకు అసలు మాటలాడుకోనే లేదట కాదూ? ఆవైరంచేత ఏమో ఏంచేసినా చెయ్యవచ్చు.

వరహాలు:— అలాంటి అఘాయిత్యం మాటలాడకు—మా నాన్నగారూ బాబయ్యగారూ మాటలాడుకోపోవడానికి వైరం చేత కాదు.

పార్వతి:— అదీగాక ఆయన యేదో శక్తిపూజ చేస్తున్నారా? నరబలికోరే శక్తికి ఏంచేసినా చేయవచ్చు. అవలీ శక్తికి పుణ్యస్త్రీలను బలియిస్తారట!

వరహాలు:— ఛీ అటువంటి మాటలనకు— మీ ప్రాణానికి నాప్రాణం అడ్డు! నదా!

పార్వతి:— మీరెన్ని అన్నా నా గుండెలో రాయి పడింది— ఒక్కక్షణం యిక్కడ ఉండ లని లేదు.

వరహాలు:— ఆ నరసన్నగాడు చెప్పిన పుల్మాయి యిల్మాయి మాటలు నమ్మి నువ్వింత భయం కల్పించుకొంటున్నావు పార్వతీ! నిజానికి ఏం కాదూ? అసలు ధనశక్తే లేదేమో యింట్లో—

పార్వతి:— ధనలక్ష్మి విహార్ అని పేరు పెట్టారే!

వరహాలు:— పేరులో ఏముంది వెర్రిదానా? బాబయ్య ఊరికే పెట్టివుంటారు. ఆపేరుతోనైనా లక్ష్మిని ఆకర్షించాలని.

పార్వతి:— లేదండి! యీ యిలు పాడుపడిన దెయ్యాల కొంపలాగ కనిపించడం లేదూ?

వరహాలు:—దెయ్యాలకొంప కాకపోతే మాత్రం యీ మారుమూల పల్లెటూరిలో యిల్లాంటి యిళ్ళల్లో ఎవరుంటారు? ఆ భయం ఏమీ పెట్టుకోక నిశ్చింతంగా ఉండు.

పార్వతి:— ఏమోనండి నాకు చాలా భయం వేస్తోంది — ఉండండి! మీ రెక్కడికీ వెళ్ళకండి? నేను ఒంటరిగా ఉండలేను.

వరహాలు:— అయ్యో! స్నానంచేసి రాపీ— యింతలోకే ఏమీ కాదులే—

(వెళును) (తలుపు తట్టినచప్పుడు)

(కుక్క కుయ్యోమని అరుసుంది)

పార్వతి:— ఎవరది? — నరసన్నా— నరసన్నా—ఎవరో వచ్చారు చూడు—(తలుపు చప్పుడు) అదిగో!ఎవరు వారు — మాటలాడరేం? (కుక్క మొరుగును) ఏదో కుక్కమొరుగులా గుందే—ఈ వర్షంలో కుక్క ఎలా గొచ్చిందో—

నరసన్నా! ఏయ్ నరసన్నా—

నరసన్న:— వచ్చానమ్మా! వచ్చా!

పార్వతి:— అమ్మయ్యా!

నరసన్న:— జడుసుకున్నారా యేమమ్మా?

పార్వతి:— కాదోయ్ —— చూడు ఎవరో తలుపు కొట్టిన చప్పుడైతేను.

నరసన్న:— గాలికేమోనండమ్మా — అలాగ కొట్టుకుంటాది.

పార్వతి:— గాలికాదు— కుక్క మొరిగినట్టు కూడా చప్పుడైంది.

నరసన్న:— కుక్కలండి అమ్మా — నల్ల కుక్కేనండి—

పార్వతి:— నల్ల కుక్కో తెల్లకుక్కో— ఇంత కటిక చీకటిలో నేను చూశానా యేమిటి— అది వూరికే అరుస్తుంటేనూ?

నరసన్న:— ఒక్క కుక్కేనండి — మనుష్యులు కూడా వచ్చారండి—

పార్వతి:— ఏమో అడుగుల చప్పుడైనట్టు కూడా ఉంది—

నరసన్న:— ఆడ అడుగులాండీ? మగ అడుగులాండీ?

పార్వతి:— నా కదేం తెలుస్తుంది— చూశానా చేశానా?

నరసన్న:— లేదండి—పదహారేళ్ళ బాలకుమార్తె లాగ వచ్చి— చిన్నకుక్కతో నడుస్తూ అడుగులు వేస్తూ అందెలమ్రోగితే...

పార్వతి:— ఏమో నేను చూడాలా యేమిటి?

నరసన్న:— గజ్జెల ఘళ్ళు ఘళ్ళు చప్పుడు విని పించలేదాండి?

పార్వతి:— అలాంటిదేమీ వినిపించలేదే—

నరసన్న:— పోనీ తలుపు తీసి చూడనాండి!

పార్వతి:— వద్దు నే వోయ్ — నరసన్నా— ఈ సారి తలుపు చప్పుడైతే చూద్దాంలే—నువ్వెక్కడికీ వెళ్ళకు నరసన్నా—ఇక్కడే వుండు.

నరసన్న:— అయ్యగారికి స్నానానికి నీళ్ళు పెట్టాలండి—పెద్దవ వెయ్యొద్దు మరి!

పార్వతి:— అవన్నీ నే చూసుకుంటానులే— అయ్యగారు స్నానంచేసి వస్తే చెప్పు—

(మళ్ళీ తలుపు చప్పుడు—కుక్క గంతులేస్తూ ఉరుకుతుంది)

నరసన్న:— అమ్మయ్యో జాగిలం అండి— అమ్మగారూ?

పార్వతి:— హా భయంలేదు ఉండవోయి నరసన్నా— ఏమండోయి — మిమ్మల్నే— ఏమండీ— అయ్యో— మామయ్యగారోయ్.

నరసన్న:— ఉండండమ్మా— వస్తున్నానమ్మా!

(కుక్క అరుపు)

పార్వతి:— ఎవరో—మనిషిలాగ కూడా ఉన్నదే!

నరసన్న:— అమ్మయ్యో! మనిషికాదు మహా శక్తి —

లీల:— స్టుపిడ్—అగు— అలాగ పారిపోతావే—

నరసన్న:— అమ్మయ్యో! ఈ శక్తి ఇంగ్లీషు కూడా మాటలాడుతుంది.

లీల:— మీ కంతా చిత్రంగానే ఉంది. మా కిట్టు ఏడీ? (కుక్క మొరుగును)

పార్వతి:— ఎవరది?

లీల:— మా కుక్క

పార్వతి:— ఈ కుక్క మీదా? మీ రెవరు?

లీల:— ధనలక్ష్మి విహార్ ఇదేనా?

పార్వతి:— అవును—

లీల:— మా కిట్టూ ఇక్కడికి రాలేదా?


# హిందీ నేర్చుకోండి !

హిందీ చదువను, వ్రాయను, మాట్లాడను, ఉపాధ్యాయుడు లేకుండా "Self Hindi Teacher"తో మూడుమాసములలో నేర్చుకోండి.

వెల రూ. 4/- పోస్టేజి 0-12-0.

Design Book అనేక రకముల నవీన ఎంబ్రాయిడరీ డిజైనులుగల పుస్తకము. వెల రు. 3-8-0 పోస్టేజి రూ. 1-0-0.

ఇంగ్లీషులో వ్రాయండి.

**Deen Brothers; Aligarh-17.**


పార్వతి:— ఏ కిట్టూ! మీకుక్కను అలాగ పిలుస్తారా?

లీల:—ఛా! డాక్టర్ కృష్ణారావ్. కిట్టూ అంటే...

పార్వతి:— కృష్ణారావంటే?—అతనా? డాక్టరు చదువుకొని...

లీల:—మీకు తెలియదా? యిక్కడికి కిప్పుడే వచ్చాడే—

పార్వతి:— మీరు కృష్ణారావుగారికి ఏమవుతారు?

లీల:— ఏమవ్వాలి! ఏమీకాను. ఫ్రెండ్.

పార్వతి:— రండి అలా కూచోండి—

లీల:— థ్యాంక్సు— మాటొచ్చె— ఎక్కడ? మీ నౌకరు ఉంటే—

పార్వతి:— నరసన్నా! నరసన్నా— భయంలేదు రావోయ్—

లీల:—భయం ఎందుకు? నన్నూ—మాకుక్కనూ చూసేనా? ఈ పల్లెటూరు వాళ్ళకు......

పార్వతి:— నరసన్నా అమ్మగారి సామాన్లు అవి ఉంటాయి లోపల పెట్టు—

లీల:— సామాన్లు ఇంకా రానేలేదూ?

పార్వతి:— రాలేదు అంటే ముందు పంపిం చారా?

లీల:— మంచి పనే — ఓహో మాకిట్టూ— ఏదో బండిమీద వేసుకొని ముందు వచ్చాడనుకొన్నాను రానేలేదా?

పార్వతి:— ఈ చిన్నస్టేషనులో బళ్ళు దొరకవు లెండి. పైగా వాన కూడా వస్తోందా?

లీల:— అలాగా? ఐ హేట్ దిస్ కంట్రీసైడ్— నాకిటువంటి పల్లెటూళ్ళంటేనే అసహ్యం—రానని ఎన్నోవిధాల చెప్పాను వింటేనా? కిట్టూ!

(తలుపు చప్పుడు)

అదిగో! కిట్టూ అయివుండాలి.

కిట్టూ:— లీలూ?— లీ ... లూ

లీల:— కిట్టూ! వచ్చావా! గుడ్ హెవెన్స్— ఎంత ఆలస్యం?

కిట్టూ:—ఆలస్యమైంది కాని ఇక్కడ యెవళ్ళూ లేరే? — నన్ను చూడగానే— యీవిడ ఎవరో అలాగ వరుగెత్తుకొనిపోయిందేమిటి?

లీల:— నీయెదట కనిపించకూడదనేమో! అదొక రకం మర్యాద!

కిట్టూ:— లీలూ— యీరాత్రి ఎక్సైటింగ్‌గా లేదూ? యీవాన— యీసామానూ, వానలో నడకా......

లీల:— నువ్వే మెచ్చుకోవాలి. అన్నట్టు— యీ సామాను ఎలా తెచ్చావు?

కిట్టూ:—మోస్ట్ ఎక్సైటింగ్—అదేమీ అడక్కు. సరే—యిదేదో డెవిల్స్‌హోంలాగుందే— నే పోయి చూస్తానుండు—మా అంకుల్—

లీల:— ది రిచ్ అంకుల్—ఆయనేనా?

కిట్టూ:— వస్తానుండు—

వరహాలు:— సారీ!

లీల:— ఏమిటి మీ ఉద్దేశం?

వరహాలు:— పార్వతీ!

లీల:— నా పేరు పార్వతి కాదు లీల!

వరహాలు:— లీలగారూ? క్షమించాలి— నేను స్నానంచేసి బట్టలు మార్చుకోవాలి— కాస్త యీ గదిలోంచి మీరు అవతలకు వెళ్తే—

లీల:— మై గుడ్ గాడ్ యీగదిలోంచి—అవతలకా?— ఇన్సల్టింగ్ ఇక్కడ ఎవరికీ మేనర్సు తెలియవు.

వరహాలు:— నన్ను వరహాలంటారులెండి— నేనలాగ వెళ్ళిపోలేను గాని ఒక్కసారి...

లీల:— ఏం పేరు?— వద్దు మీరు పోనక్కర లేదు. నేనే పోతాను.

వరహాలు:— ఎంతమాట. అలా కూచోండి.

లీల:—కిట్టూ ఎక్కడ?డాక్టర్ కృష్ణారావు.

వరహాలు:— అయితే కృష్ణారావు వచ్చాడా?

లీల:— ఏం వచ్చి వెళ్ళారు— అతన్ని చూడనే లేదు?

వరహాలు:— ఏదీ ఇప్పుడే స్నానంచేసి వస్తున్నాను. నన్ను క్షమించాలి— మీరు మిసెస్ కృష్ణారావు అనుకొంటాను.

లీల:— గుడ్ హెవెన్స్—నో—నో—నేను మిస్ లీలను. కృష్ణారావు నా ఫ్రెండు అంతే— వూరికే హాలీడేకని తీసుకొచ్చాడు—అంతే—ఒక మగవాడూ ఆడదీ కనిపిస్తే చాలు యీ పల్లెటూరి వాళ్ళకు దాంపత్యం కలిపేస్తారు.

వరహాలు:— బాగుంది. ఉండండి లోపలికిపోయి మీ కన్ని యేర్పాట్లూ చేయిస్తాను మీరు ఉండడానికి దానికీ.

లీల:— చూడూ— ఏ అబ్బాయి?

నరసన్న:— అయ్యగారు— ఆ కిష్టిగాడు అంటూ ఉంటా రండి— మా అయ్యగారు—ఆ కిట్టిగాడుగారు భార్యగాకాండి— తమరు—

లీల:— ఏమిటీ! భార్యనా నేనేమీకాను— నోరు ముయ్. ఒక స్త్రీకి యింకొకరి భార్యగా తప్ప వేరే వ్యక్తిత్వం లేదా?

నరసన్న:— తమరుకూడా తా నంచేత్తే— వానలో వచ్చారు.

లీల:— నా స్నానం సంగతి నీకెందుకు పో—

కిటూ :— గెట్‌రెడీ. లీలూ!— మనం చాలా లేటుగా వచ్చాం— నీవు వేరే మరో గదిలో యీ సామాన్లు సర్దుకో.

వరహాలు:— కృష్ణా! నిన్ను కలుసుకొని చాలా కాలం అయింది సుమా? ఎన్నేళ్ళు ఎన్నేళ్ళు?

కిటు :— మరచేపోయాను— యీతను— మా మేనమామ వరహాలు— ఈమె—నా ఫ్రెండ్ లీలావతి.

వరహాలు:— నమస్కారం అండి—

లీల:— నమస్కారం— ఇప్పుడే కలుసుకున్నాం విదౌట్ ఎని ఇంట్రొడక్షన్.

కిటూ :— దానికేం? ఏమోయి వరహాలు— రెండుగదులుంటే— బాగుండదూ?

వరహాలు:— రెండుగదులు లేవేమో!

శీల:— నా కభ్యంతరం లేదు— మరో—గది ఏందుకు? మనమిద్దరం ఒక గదిలోనే ఉంటాం!

కిట్టూ:— ముందు నాలుగు లాంతర్లు పంపించు— ఈ చీకటిలోకి.

వరహాలు:— నేవెళ్ళి— అవన్నీ చూస్తాను— మీరు నిలాగో సర్దుబాటు చేసుకోవాలి.

తలుపుకొట్టిన చప్పుడు.

శీల:— ఎవరది?

సాంబమూర్తి:— భూషణంగారూ? భూషణంగారూ?

శీల:— ఏ భూషణంగారు?

సాంబమూర్తి:— ఇంకే భూషణంగారూ? ధనలక్ష్మీవిహార్ అంటే యీ యిల్లేనా?

శీల:— అవును—

సాంబమూర్తి:— ఈయింటి యజమాని—

సరస్వతి:— ఏమండి! ఈయిల్లు అవునో కాదో చూడండి? ఆడవాళ్ళు కనిపిస్తున్నారు. ఆయనకి ఆడదిక్కు లేదన్నారు.

సాంబమూర్తి:— కాకపోవడమేమిటి "ధనలక్ష్మి విహార్" అని వ్రాసిఉంటే.

సరస్వతి:— ఇల్లు అదే అయితే మావయ్యగా రుండక ఎక్కడికి వెళ్తారు—మనల్ని రమ్మని ఉత్తరం వ్రాసి—

శీల:— నాకూ తెలియదు—మేంకూడా మీలాగే కొత్తగానే వచ్చాం—

సాంబమూర్తి:— ఎవరో వస్తున్నారు.

వరహాలు:— ఏంరోయి— మూర్తి— అంతా కులాసా? ఢిల్లీనించి ఎప్పుడొచ్చావు— ఏమిటి విశేషాలు— ఇదిగో సరసూ—

సాంబమూర్తి:— వరహాలూ— నువ్వు యిక్కడికే వచ్చావు—

వరహాలు:— ఏంలేదు— ఊరికే చూచి పోదామని—

సాంబమూర్తి:— బాగానేవుంది. అంతా యిక్కడే చేరుకున్నాం— మా కుటుంబమంతా తీర కయ్యేదు. ఈ ఏడితే దాంకంతా కదుల్తుంది.

వరహాలు:— ఆ బంధువ్య ఉద్దేశమే అది—యీ యిలు కొప్పందుకులందరినీ యిక్కడ చేర్చి— యూపిద్ధంగా— కుటుంబ సమావేశం జరిపి—

సరస్వతి:— మాలక్ష్మియ్యేది— ఆవిడవచ్చిందా?

వరహాలు:— ఆవిడా వచ్చింది. లోపల ఉంది. వంటయేర్పాటు చూస్తోంది.

సరస్వతి:— మావయ్యో—

వరహాలు:— పూజలో కూర్చున్నాడు—

సాంబమూర్తి:— ఏంపూజ?

వరహాలు:— శక్తిపూజట!—

మూర్తి:— ఇదేమిటో చిత్రంగా ఉంది. దాని కెదుట అనకు—అసలు హిస్టీరియా మనిషి—శక్తి భక్తి అంటే పూనకం వస్తుంది.

వరహాలు:— అన్నట్టు మరచిపోయాను—

భూషణం:— ఇదిగో సాంబమూర్తీ వచ్చావు టోయి— ఏమమ్మా కులాసాగా ఉన్నావా?

సరస్వతి:— ఏదో యిలావుంటున్నాను.

భూషణం:— ఇపుడు కొంచెం నయమేనా? కొత్తగా పాలిపోయిన ట్టుండేదానివి.

సరస్వతి:— ఏదోలెండి— అప్పుడప్పుడు ఫిట్సు వస్తూ ఉంటాయి.

భూషణం:— మీ సామాన్లు అవీ యీ మూల గదిలో పెట్టుకోండి. అది పూజ గది— యీ గదిలో వరహాలూ, పార్వతి ఉన్నారు—కిష్టిగా డేడి? వా డీ ముందు గదిలో ఉంటాడు.

కిట్టూ:— ఇదిగో వచ్చాను మావయ్యా—

భూషణం:— బాగుంది నాయనా? నీవు పెళ్ళి ఎపుడు చేసుకొన్నావురా మాతో ఎవరితోనూ చెప్పకుండా?

కిట్టూ:— మీతో చెప్పకుండా పెళ్ళి చేసుకున్నానా? ఈవిడ నా స్నేహితురాలు శీలావతిగారండీ—

శీల:— నమస్కారం అండీ—

భూషణం:— పెళ్ళి లోపల స్నానం అదీ చూడండి వేడినీళ్ళు పెట్టేవున్నాయి.

ఒరేయ్ వరహాలు భోజనాల ఏర్పాట్లు చేయించు—

వరహాలు:— పార్వతమ్మగారు చేస్తున్నారండీ— వడ్డించవచ్చు.

భూషణం:— ఒక్కక్షణం ఉండి భోజనాలు చేసేంతర్వాత మీ మీ గదుల్లో విశ్రమించండి, ఇప్పటికే పొద్దుపోయింది—రేపు మాట్లాడుకోవచ్చు.

శీల:— కిట్టూ నాకేమిటో యిల్లు ఏదోగా వున్నది—

కిట్టూ:— నేనూ అదే అనుకుంటున్నాను— పూజా గదిలో ఏదో దుర్గమ్మ ఉందట—



లీల:— నువ్వు నమ్ముతావా?

కిట్టూ:— అదే వెళ్ళి చూడాలి—ఆ పీఠం క్రింద దవ్వి చూసేనో—

లీల:— మన కెందుకు? ఈ అవస్థ—అన్నట్టు 'టోనీ' యేదీ?

కిట్టూ:— ఇక్కడే వుంటుంది. ఈ కథంతా ఆ నౌకరు చెప్పాడు— ఈ మిస్టరీ ఏమిటో సాల్వు చెయ్యాలి.

(గజ్జెలు ఘల్ ఘల్)

నర:— ఏమండీ! ఏదో చప్పుడవుతోంది—నాడు చెప్పాడు—ఆ శక్తి యిలాగ సంచరిస్తూ వుంటుందట!

సాంబమూర్తి:—ఏమీ లేదు పడుకో?

నర:— అదిగో గజ్జెల చప్పుడు—కుక్క—బాబోయ్! కుక్క!—

సాంబమూర్తి:— ఏమిటో ఆ చప్పుడు నే వెళ్ళి చూసొస్తాను—ఈ ప్రక్కగదిలో ఆ కాలేజి పిల్ల లీల.

లీల:— ఎవరు నువ్వు?

సాంబమూర్తి:— నేను మూర్తిని. అర్ధరాత్రి కాడ నృత్యం ఏమిటి?

లీల:— అర్ధరాత్రితో డాన్స్! డోన్ట్ టాక్ నాన్సెన్స్. యీ మిష పెట్టి యీ గదిలోకివచ్చి— 'టోనీ'—(కుక్క మొరుగుతుంది.)

నర:— ఓ హో హో భయంతో అరుస్తుంది.

లీల:—అయ్యో... కిట్టూ—

పార్వతి:— ఏమండోయ్ ఇదేదో శక్తియేమో—

వరహాలు:—నరసన్నా—కృష్ణారావు! మావయ్యా!

నరసన్న:—ఇదేదో భూతశక్తి వనండి—బాబోయి—ఈ యిల్లు వద్దండి—అయ్యగారోయ్!

భూషణం:— కిష్టిగా — కిష్టిగా ఒరేయ్ వింతవని చేశావురా? నన్ను గునపంతో పొడవబోతావు—

కిట్టూ:— నిన్నుకాదు మావయ్యా— యీ గదిలో—

వరహాలు:— అదేదో— రగడ జరుగుతోంది— అలా పదండి—

లీల:— ముందీనిడకు స్పృహ తెప్పించాలి—

కిట్టూ— ఇక్కడ హిస్టీరియా ఫిట్.

కిట్టూ:— ఫిట్ వచ్చిందా. వీళ్ళంతా హిస్టీరియా ఎత్తినట్టె కనిపిస్తున్నారు.

భూషణం:— కిష్టిగా— పాపిష్టి వెధవా— ఎక్కడికి పారిపోతావు— నిన్ను చంపాలనే—

మూర్తి:— మందితప్పి ఆపండి. యీ పరుసుకు తెలివి తెప్పించనీయండి.

కిట్టూ:— సరస్వతి అక్కయ్యా? నీళ్ళా అవి తేండి— స్మెల్లింగు సాల్టు.

నర:— అమ్మయ్య! ఏ దే మి టి? దెయ్యం బాబోయి—

కిట్టూ:— భయంలేదు వెళ్ళిపోదాం యీ యిల్లు వదలి.

సాంబమూర్తి:— ఇపుడే వెళ్ళిపోదాం పద— ఆ భయంవుంటే ఫిట్సు ఎక్కువవుతాయి (అని బయలుదేరుతారు)

లీల:— ఐయాయ్ ఫెడ్అప్ విత్ దిస్ హౌస్.

పార్వతి:— ఏమండీ మనం పోదాం పదండి. ఈ ఇల్లు చూస్తే నా కసహ్యంగా ఉంది—పేకావు కిట్టూ— (అందరూ వెళ్ళిపోతారు ఆ రాత్రివేళ.)

(మర్నాడు ఉదయం)

భూషణం:— నరసన్నా?

నరసన్న:— బాబూ

భూషణం:— వాళ్ళంతా వెళ్ళిపోయారా? ఎందుకంత భయపడి వెళ్ళిపోయారు?

నరసన్న:— ఇక్కడేదో ధనశక్తి ఉందని ఎలాగో తెలిసిందండి అరికి—

భూషణం:— ఎవరు చెప్పారురా? నిజంచెప్పు— నువ్వేనా?

నరసన్న:— నేనే మాటమీద మాటొచ్చి అనేశానండి—చెప్పకపోతే ఆ పాపం నాకు చుట్టుకుంటుందని చెప్పేశానండి— ధనశక్తి మాట.

భూషణం:— ధనశక్తి లేదు—ఏమీలేదు అంతా అబద్ధం— నీ కెవరు చెప్పారీ సంగతి—ఆ నాగన్న చెప్పేనా?

నరసన్న:— మరేనండి!

భూషణం:— ఈ యిల్లు మళ్ళా తక్కువ చేసి— తీసుకుందామని వాడి యెత్తు—ఆ రాత్రి చప్పుళ్ళు చేశాడు.

నరసన్న:— గజ్జెలూ అవీ అక్కడే పడివున్నాయండి. ఎందుకు చేశారోనండి అలాగ?

భూషణం:— ఇలాగ భయం కల్పిస్తే యీ యింట్లో ఎవళ్ళూ లేకుండా పోతారని. ★


రత్నపురుషవేష్టం

బంగారు చేర్చబడినది మేహము విక్రాంతి. అత్యుష్ణము. పాలుమాలిక కాళ్లతిమ్మిరి. ఇతర నరములకు సంబంధించిన వ్యాధులు. మూత్రవ్యాధులు మొదలగువానిని హరించి బలమును, కాంతిని ఇచ్చును రెండు శబ్బాలు చాలును.

20 కు డబ్బా రు. 3-12-0 వి పి 1/-

ఇండియన్ మెడిసన్ హౌస్,

లక్ష్మీటాకీసు రోడ్డు-విజయవాడ-2


# ఆమె ఆవేశి

+

శ్రీ సుభాష్ ముఖోపాధ్యాయ్

నింగి వంక చూస్తే
నీ రూపు
నయనాలు బంధిస్తే
నీ రూపు
నిర్ఘాత నిర్ఘోషంయుంచె త్తుతో
నీ గొంతు.
నన్ను పిలుస్తో
నీరస స్వరాలతో
దిన రాత్రులు శానా
తునకలు చేస్తో
మృత్యు భయంతో
జీవితాన్ని కౌగలించి
వారి రోదనా రవళి
కాన
పిలుస్తో నన్ను
నీ గొంతు.
నిర్ఘాత నిర్ఘోషం ముంచెత్తి
వస్తున్నాను
గాఢాంధతటిని పలిక నెట్టుతో
వస్తున్నాను.
నిష్క్రాంతి
కృపాణ పాణీ,
నిష్ఠాతు నిమంగి,
నిలు!
సమస్త పృథ్వీ నావహించి
తెస్తున్నాను
నిష్కళ నిరంతర శాంతి!

అనుకృతి: వజీర్ రహ్మాన్